



వినతులు స్వీకరిస్తున్న కలెక్టర్ రంజిత్ బాష

గోడు వెళ్లబోసుకున్నారు

- ప్రజా సమస్యల పరిష్కార వేదికకు పోటెత్తిన అర్జీదారులు - భూ సమస్యలే అధికం

ప్రజాశక్తి-కర్నూలు ప్రతినిధి

కర్నూలు కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికకు అర్జీదారులు పోటెత్తారు. జిల్లాలోని నలుమూలల నుంచి వచ్చిన అర్జీదారులు తమ సమస్యల గోడును వెళ్లబోసుకున్నారు. అర్జీదారుల నుంచి కలెక్టర్ పి.రంజిత్ బాషా, జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి.నవ్య అర్జీలను స్వీకరించారు. మొత్తం 150 మంది అర్జీదారులు వచ్చి తమ సమస్యలను విన్నవించుకున్నారు. వచ్చిన అర్జీల్లో రెవెన్యూకు సంబంధించిన వాటిలో అత్యధికంగా భూ సమస్యలకు చెందినవే ఉన్నాయి. నాన్ రెవెన్యూకు సంబంధించిన వాటిలో కొత్త పింఛన్ల మంజూరు వంటివి ఉన్నాయి. ప్రజా సమస్యల పరిష్కార వేదికకు వచ్చిన వారిలో కొందరి సమస్యలు ఇలా..

నా కొడుకు ప్రాణాలు కాపాడండి



నా కొడుకు ఎస్ఎండి కైఫ్ హిమోగ్లోబిన్ డెఫీషియన్సీ వ్యాధితో బాధపడుతున్నాడు. నెలకోసారి ఐవిఐజి ఇంజక్షన్ వేయించాలి. ప్రస్తుతం ఆ ఇంజక్షన్ కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో లేదు అంటున్నారు. ఎలాగైనా ఆ ఇంజక్షన్ అందేలా చేసి నా కొడుకు ప్రాణాలు కాపాడండి.

- నసీర్ బాషా, గనిగల్లీ, కర్నూలు.

నా భూమిని నా పేరు మీదకు మార్చాలి



నాకు మూడున్నర ఎకరాల భూమి ఉంది. నా దగ్గర భూమికి సంబంధించిన పాస్ బుక్ కూడా ఉంది. నా భూమిని వేరే వాళ్లు ఆన్‌లైన్ చేసుకున్నారు. పాస్‌బుక్ కూడా తీసుకున్నారు. నా భూమిని నా పేరు మీదకు మార్చేలా చూడాలి.

- మద్దిలేటి, తిప్పాయపల్లె, ఓర్వకల్లు మండలం.

అంగన్‌వాడీ బిల్లులు రావాలి



అంగన్‌వాడీ కార్యకర్త ఆరోగ్యం బాగోలేకపోతే ఆయాగా ఉన్న నేను సొంత డబ్బులతో అంగన్‌వాడీ కేంద్రాన్ని నడిపాను. తీరా బిల్లులు మాత్రం కార్యకర్త పేరుతో చేశారు. మొత్తం 18 నెలల బిల్లులు రావాల్సి ఉంది. ప్రస్తుతం అంగన్‌వాడీ కార్యకర్త లేదు. ఆ స్థానంలో నన్ను నియమించాలి.

- కె.ఆనందమ్మ, కందనాతి, ఎమ్మిగనూరు మండలం.

భూమి ఎన్‌ఒసి కోసం వచ్చాను..



మా తండ్రికి 25 సెంట్ల భూమి ఉంది. ఆయన చనిపోయిన 40 ఏళ్లు అవుతోంది. ఇప్పుడు ఆ భూమిని నా కొడుకు పేరు మీద రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని వెళ్తే ఎన్‌ఓసి కావాలని కల్లూరు సబ్ రిజిస్ట్రార్ అడుతున్నారు. నాకు నా భూమికి సంబంధించిన ఎన్‌ఓసి ఇవ్వాలని కోరడం కోసం వచ్చాను.

- కురవ చిన్న బీరప్ప, చెట్ల మల్లాపురం, కల్లూరు మండలం.

చుక్కల భూముల నుంచి తొలగించాలి



నాకు 6 ఎకరాల 13 సెంట్ల భూమి ఉంది. ఆ భూమి ప్రభుత్వ రికార్డుల్లో చుక్కల భూమిగా చూపిస్తోంది. దాంతో సమస్య తలెత్తింది. నా భూమిని చుక్కల భూముల నుంచి తొలగించి నాకు న్యాయం చేయాలి.

- నడిపి మిన్నయ్య, పి.కోటకొండ, దేవనకొండ మండలం.

హాస్టళ్ల తనిఖీ నివేదిక నమోదు చేయాలి

- కలెక్టర్ రంజిత్ బాష

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

జిల్లాలో సంక్షేమ హాస్టళ్ల స్థితిగతులపై అధికారులు పరిశీలన చేసిన తనిఖీ నివేదికను వెంటనే సంబంధిత పోర్టల్‌లో నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాష అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక' ద్వారా జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాష జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి.నవ్య ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. జిల్లా కలెక్టర్ అర్జీల పరిష్కారం, పురోగతిని సమీక్షించారు. రెవెన్యూ, పోలీస్ శాఖల్లో రీఓపెన్ కేసులు ఎక్కువగా ఉన్నాయన్నారు. రెవెన్యూ శాఖకు సంబంధించి అర్జీలు రీఓపెన్ కాకుండా జాయింట్ కలెక్టర్, డిఆర్ఒ సమీక్ష చేయాలని సూచించారు. 15 రోజులకు ఒకసారి ఈ రిపోర్ట్ పై కూడా సమీక్ష నిర్వహిస్తానని కలెక్టర్ తెలిపారు. జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి.నవ్య, అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ చల్లా కళ్యాణి, ఇంఛార్జి డిఆర్ఒ చిరంజీవి, జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

వందరోజుల పని దినాలు కల్పించడం లేదు

ఉపాధి హామీ పథకం కింద జిల్లాలో సగటున ఒక కూలికి 29 రోజులు మాత్రమే పని దినాలు కల్పించారని, ఇంకా 71 రోజులు కల్పించడం లేదని జిల్లా కలెక్టర్ పి రంజిత్‌బాష అసంతృప్తి వ్యక్తం చేశారు. వందరోజుల పని దినాలు కల్పించడంలో అధికారులు వైఫల్యం చెందారన్నారు. సోమవారం సాయంత్రం జిల్లా కేంద్రం నుండి ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లాలో గృహ నిర్మాణాల పురోగతిలో పత్తికొండ డివిజన్‌లో ఇంజనీరింగ్ అసిస్టెంట్లు సరిగ్గా పనిచేయకపోవడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. వంద రోజుల్లో నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేయాలని ఆదేశించారు.పింఛన్ల పంపిణీ ఉపాధి హామీ పనుల కల్పనపై ఎంపిడిఒలు ప్రత్యేకదృష్టి సారించాలని ఆదేశించారు..సమావేశంలో జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి.నవ్య, అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ చల్లా కళ్యాణి, జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

పింఛన్ల పంపిణీలో జిల్లా అగ్రస్థానం

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

ఈనెలలో మాసంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ లో 99.47 శాతంతో కర్నూలు జిల్లా రాష్ట్రంలో అగ్రస్థానంలో నిలిచిందని డిఆర్‌డిఎ పిడి సలీం బాష సోమవారం ఒక ప్రకటనలో వెల్లడించారు. జిల్లాలో మొత్తం 2 లక్షల 42 వేల 583 పింఛన్ దారులు ఉండగా అందులో 2 లక్షల 41 వేల 293 పింఛన్లను పంపిణీ చేసి జిల్లా రాష్ట్రంలో మొదటి స్థానంలో నిలిచిందన్నారు. పెన్షన్ల పంపిణీలో భాగస్వామ్యమైన సచివాలయ సిబ్బంది ఇతర ఉద్యోగులకు ఆయన అభినందనలు తెలియజేశారు.

కల్లూరు ఎపిఎంను సస్పెండ్ చేయాలి

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

విఒఎల అక్రమ తొలగింపుకు పాల్పడుతున్న కల్లూరు ఎపిఎంను వెంటనే సస్పెండ్ చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు పిఎస్.రాధాకష్ణ డిమాండ్ చేశారు. సోమవారం కలెక్టరేట్ ఎదుట గాంధీ విగ్రహం సమీపంలో విఒఎల యూనియన్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం జిల్లా కలెక్టర్ ను కలిసి వినతి పత్రం సమర్పించారు. సిఐటియు జిల్లా అధ్యక్షుడు పిఎస్.రాధాకృష్ణ ,విఒఎల సంఘం జిల్లా కార్యదర్శి సుంకన్న, కోశాధికారి రంగన్నలు మాట్లాడుతూ ఎటువంటి పక్షపాతం లేకుండా పొదుపు మహిళలకు సేవ చేస్తున్న విఒఎలకు చాలిచాలని వేతనాలతో విధులు నిర్వహిస్తున్నారన్నారు.. మరోపక్క రాజకీయ వేధింపులతో అక్రమ తొలగింపులకు పాల్పడుతున్నారని పేర్కొన్నారు. విఒఎలపై రాజకీయ వేధింపులు లేకుండా కట్టడి చేయాలని వారుడిమాండ్ చేశారు . అలాగే ఉద్యోగ భద్రత కల్పించి పెండింగ్ వేతనాలను విడుదల చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



సిఐటియు ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నానుద్దేశించి మాట్లాడుతున్న పిఎస్.రాధాకృష్ణ

విద్యాలయ నిర్మాణాలు పూర్తి చేయాలి : ఎస్ఎఫ్ఐ

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

నిర్మాణంలో ఉన్న మైనార్టీ విద్యాలయ భవన నిర్మాణాలను త్వరగా పూర్తిచేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రంగప్ప అబ్దుల్లా డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా కలెక్టర్‌కు వారు వినతిపత్రం అందజేశారు. జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రంగప్ప, అబ్దుల్లా మాట్లాడుతూ గత రాష్ట్ర ప్రభుత్వం మైనార్టీ ప్రభుత్వ విద్యా సంస్థల పైన చిన్నచూపు తగదన్నారు. జిల్లావ్యాప్తంగా రూ 55.42 కోట్లతో ఆదోని, కర్నూలు పట్టణ, మండల కేంద్రాలలో ప్రీ మెట్రిక్, పోస్ట్ మెట్రిక్ హాస్టల్లో, ఐటిఐ జూనియర్, డిగ్రీ కళాశాలలకు కేవలం శంకుస్థాపన చేసి వాటిని పూర్తి చేయకుండా వదిలేసిందన్నారు. కర్నూలు నగరంలో ఉన్న గణేష్ నగర్ మైనార్టీ సంక్షేమ హాస్టల్‌లో సరైన సౌకర్యాలు లేక విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారన్నారు. విద్యార్థులు అధికారులకు సమస్యలు ఎన్నిసార్లు వారి దృష్టికి తీసుకొచ్చినా పరిష్కరించడం లేదన్నారు. కలెక్టర్ వెంటనే స్పందించి కర్నూల్ ఆర్‌డిఒతో విచారణ చేసి నివేదికను అందజేయాలని ఆదేశించారు.

ముగిసిన రాష్ట్రస్థాయి క్రీడా పోటీలు

ప్రజాశక్తి - కోసిగి

మండలంలోని డి.బెళగల్ గ్రామంలో విజేత యూత్ అసోసియేషన్ అధ్వర్యంలో రాష్ట్రస్థాయి అండర్-17 లాక్రోస్ క్రీడా పోటీలు సోమవారం ముగిశాయి. గెలుపొందిన జట్లకు ల్యాక్రోస్ క్రీడల అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ముని కృష్ణయ్య, ప్రధాన కార్యదర్శి సురేంద్ర రెడ్డి షీల్డ్స్, మెడల్స్, సర్టిఫికెట్స్ అందజేసి అభినందించారు. ల్యాక్రోస్ అండర్-17 పోటీల్లో కర్నూలు జిల్లా టీమ్ ఛాంపియన్‌గా నిలిచింది. రన్నర్‌గా ప్రకాశం జిల్లా, తృతీయ స్థానంలో శ్రీకాకుళం జిల్లా టీమ్ నిలిచింది. పోటీలను నిర్వహించిన హైస్కూల్ ఫిజికల్ డైరెక్టర్ శివను అభినందించారు. సర్పంచి రామయ్య, ఉప సర్పంచి పాండురంగ, ప్రభాకర్ రెడ్డి, నాగరాజు, సల్మాన్ రాజు, హుస్సేని, రాజశేఖర్ రెడ్డి, మల్లికార్జున, భీమ, నాగలింగ, రాయుడు, బసవరాజు, హుస్సేని, బసవలింగప్ప, సీతారాముడు, మహ్మద్ అలీ, యోహాను, ఆనంద్, శివరాం పాల్గొన్నారు.

పచ్చి మిర్చి ధర పతనం

- మార్కెట్‌లో వ్యాపారులు కిలోకు రూ.5
- నూటికి రూ.పది కమీషన్ వసూలు
- బహిరంగ మార్కెట్‌లో రూ.30 నుంచి రూ.50
- ఆందోళన చెందుతున్న రైతన్న

ప్రజాశక్తి-పత్తికొండ

రెండు నెలల కింద పచ్చిమిర్చి రైతులను ఎంతో సంతోషపరిచింది.. ఇప్పుడు అదే పచ్చిమిర్చి రైతులను కన్నీళ్లు పెట్టిస్తుంది. పత్తికొండ వ్యవసాయ మార్కెట్లో గత పది రోజులు నుండి పచ్చిమిర్చి ధర పూర్తిగా పడిపోవడంతో రైతులు లబోదిబోమంటున్నారు. పెట్టుబడికూడా రావడం లేదని కన్నీరు పెడుతున్నారను. పత్తికొండ, తుగ్గలి,దేవనకొండ, మద్దికేర గ్రామీణ ప్రాంతంలోని రైతులు గత ఏడాది పచ్చిమిర్చి 367 ఎకరాలలో సాగు చేశారు. ఈ ఏడాది 250 ఎకరాలలో పచ్చిమిర్చి సాగు చేసినట్లు వ్యవసాయ అధికారులు వెల్లడించారు. ఎకరా పచ్చిమిర్చి సాగు చేయడానికి సుమారు రూ.1.50 లక్షలు ఖర్చు అవుతుందని రైతులు చెబుతున్నారు. పత్తికొండ వ్యవసాయ మార్కెట్ కు పత్తికొండ ,తుగ్గలి, మద్దికేర, దేవనకొండ, ఆస్పరి, ఆలూరు మండలాల రైతులు పచ్చిమిర్చి అమ్ముకోవడానికి వస్తున్నారు. 15 కిలోల ప్యాకెట్ రూ.80 పోవడంతో రైతులు నిరాశ చెందుతున్నారు.



మార్కెట్లో కిలో రూ.3 నుంచి రూ.5 వ్యాపారస్తులు కొనుగోలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బహిరంగ మార్కెట్లో కిలో రూ.30 నుంచి రూ.50 ప్రజలకు అమ్ముతున్నారని మండిపడుతున్నారు. పచ్చిమిర్చి కొనుగోలు చేసే వ్యాపారస్తులు సిండికేట్ కావడంతో ధరలు పూర్తిగా తగ్గిస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పత్తికొండ మార్కెట్ నుండి ప్రతి రోజు 1000 నుండి 1500 క్వింటాళ్ల వరకు పచ్చిమిర్చిని హైదరాబాద్, వరంగల్, కామారెడ్డి, సుదూర ప్రాంతాలకు ఎగుమతి చేస్తున్నారని అధికారులు చెబుతున్నారు. ఇప్పటికైనా మార్కెట్ అధికారులు జోక్యం చేసుకొని పచ్చిమిర్చి రైతులకు కనీస గిట్టుబాటు ధర కల్పించాలని రైతులు కోరారు.

15 కిలోలు రూ.80 కొనుగోలు చేశారు

- రైతు.. విశ్వనాథ్, పత్తికొండ



ఎకరా పొలంలో పచ్చిమిర్చి పంటను సాగు చేశాను. దాదాపు రూ.1.20 లక్షలు పెట్టుబడి పెట్టాను. మొదటి కోత 23 ప్యాకెట్లు మార్కెట్ కు తీసుకొస్తే వ్యాపారస్తులు 15 కిలోల ప్యాకెట్‌ను రూ.80 కొనుగోలు చేశారు. కూలి, రవాణా ఖర్చులు కూడా రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.



మొక్కల కుంభకోణం పై విచారణ చేయాలి

కలెక్టర్‌కు పట్టణ పౌర సంక్షేమ సంఘం వినతి

ప్రజాశక్తి- కర్నూలు కలెక్టరేట్

కర్నూలు నగరంలో మొక్కల పెంపకం పేరుతో జరిగిన కుంభకోణంపై వెంటనే విచారణ చేయాలని పట్టణ పౌర సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు ఇరిగినేని పుల్లారెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా కలెక్టర్‌ను పట్టణ పౌర సంక్షేమ సంఘం ప్రతినిధి బృందం కలెక్టర్‌కు ఇరిగినేని పుల్లారెడ్డి, ఎం. నాగరాజు, సివి.వర్మ, సి.మద్దిలేటి లు ఉన్నారు. నగరంలో ప్రధాన తారు రోడ్లపై ఇనుప రాడ్లతో సిమెంట్ బెడ్డు వేసి..దానికిరువైపులా ఆర్ సి సి గోడలు నిర్మించి మధ్యలో మొక్కలు నాటేందుకు నాసిరకం మట్టి వేరన్నారు.మొక్కలకు నేలకు సంబంధం లేకుండా డివైడర్లు నిర్మిస్తూ కోట్ల రూపాయల ఖర్చు చేస్తున్నారన్నారు.. మొక్కల పేరుతో జరుగుతున్న నిర్మాణాల్లో రూ.కోటికి పైగా కుంభకోణం జరిగిందన్నారు.. దీనిపై విచారణ జరిపించి ప్రజాధనాన్ని కాపాడాలన్నారు. నగరంలో కుక్కల బెడద పెరిగిపోయిందని, పిల్లలు వృద్ధులు బయటికి రావడానికి భయపడుతున్నారన్నారు. రోడ్లపై వెళ్లే ద్విచక్ర వాహనదారుల వెంటపడుతూ ప్రజలను గాయపరుస్తున్నాయన్నారు. కుక్కలను బంధించి పునర్వాసం కేంద్రాలు ఏర్పాటు చేసి అందులో వదలాలని కోరారు.



సదస్సు కరపత్రాన్ని విడుదల చేస్తున్న ప్రిన్సిపల్ ఇందిరాశాంతి,తదితరులు

రెండు రోజులపాటు జాతీయ సదస్సు

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్ : ఈనెల 3,4 తేదీల్లో మంగళ , బుధవారాలలో డాక్టర్స్ కాలనీలో ఉన్న ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాలలో తెలుగు విభాగం ఆధ్వర్యంలో తెలుగులో అనువాదంపై రెండు రోజుల జాతీయ సదస్సు నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.ఇందిరా శాంతి పేర్కొన్నారు. కళాశాలలో జాతీయ సదస్సుకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. జాతీయంగా, అంతర్జాతీయంగా మరెందరో విశిష్ట అతిథులు హాజరవుతున్నారని తెలిపారు. సాహిత్య అభిమానులు విశేషంగా ఈ ఆన్‌లైన్ వెబినార్‌లో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. కళాశాల వైస్ ప్రిన్సిపల్ జె.హేమంత్, కళాశాల అకడమిక్ కోఆర్డినేటర్ టి.మాదన్న తెలుగు విభాగాధిపతి డాక్టర్ వి.వింధ్య వాసినీ దేవి, అధ్యాపకులు రాము దాసరి , ఇతర అధ్యాపకులు పాల్గొన్నారు.

పోటీ తత్వాన్ని అలవర్చుకోవాలి

డాక్టర్ సి వాసురెడ్డి

ప్రజాశక్తి - కర్నూలు జిల్లాపరిషత్

విద్యార్థులు పోటీ తత్వాన్ని అలవర్చుకోవాలని డాక్టర్ సి.వాసు రెడ్డి పిలుపునిచ్చారు. స్థానిక కొండారెడ్డి బురుజు పార్క్ లో ఏర్పాటుచేసిన తైక్వాండో బెల్ట్ గ్రేడింగ్ ప్రధానోత్సవం లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలంటే శారీరక శ్రమతో కూడిన క్రీడలను అభ్యసిస్తే ఆరోగ్యంతో పాటు విద్య అవకాశాలను మెరుగుపరుచుకునే అవకాశం ఉంటుందన్నారు. అనంతరం తైక్వాండో బెల్ట్ గ్రేడింగ్‌లో బెల్టులు సాధించిన విద్యార్థులు సారధి, కె.సుధీర్, హేమలత, శ్రీలక్ష్మి, చాతుర్య, మానస్విని, విష్ణుసాయి, తీర్థలకు బెల్టులు ప్రదానం చేశారు . ఈ కార్యక్రమంలో కర్నూలు జిల్లా తైక్వాండో అసోసియేషన్ జాయింట్ సెక్రెటరీ టి వెంకటేశ్వర్లు, ఆర్గనైజింగ్ సెక్రటరీ, శిక్షకులు టి.అజయ్, టి.తేజ, టీ.తిలక,అఖిల, టి.సాయికృష్ణ, విశ్వాస్ రావు, మల్లేష్, క్రీడకారులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



ఫిర్యాదులను త్వరగా పరిష్కరించాలి : ఎస్‌పి

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్

ఫిర్యాదుల పై త్వరితగతిన స్పందించి, పరిష్కరించాలని జిల్లా ఎస్‌పి జి బిందు మాధవ్ పోలీసు అధికారులను ఆదేశించారు. కర్నూలు కొత్తపేటలోని కర్నూల్ టూ టౌన్ పోలీస్ స్టేషన్ ప్రక్కన ఉన్న ఎస్‌పి క్యాంపు కార్యాలయంలో జి.బిందు మాధవ్ సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంకు వచ్చిన ప్రజల సమస్యల వినతులను స్వీకరించి ఫిర్యాది దారులతో ఎస్‌పి మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి మొత్తం 96 ఫిర్యాదులు వచ్చాయి. వచ్చిన ఫిర్యాదులన్నింటిపై చట్ట ప్రకారం విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఎస్పీ హామీ ఇచ్చారు. లీగల్ అడ్వైజర్ మల్లికార్జున రావు, సిఐ శివశంకర్, ఎస్ఐ పెద్దయ్య నాయుడు పాల్గొన్నారు.



బాధితుల సమస్యలను వింటున్న కకర్నూలు ఎస్‌పి బిందుమాధవ్

వైఎస్ రాజశేఖర్‌రెడ్డికి ఘననివాళి

వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 15 వర్ధంతి సందర్భంగా సోమవారం జిల్లా వ్యాప్తంగా వైసిపి, కాంగ్రెస్ నాయకులు ఘనంగా నివాళులు అర్పించారు. ఆయన విగ్రహాలకు , చిత్రపటాలకు పూల మాలలు వేశారు.

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

ఓర్వకల్లు మండలంలో మాజీ సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతిని సోమవారం వైసిపి నాయకులు కార్యకర్తలు, ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని వైఎస్ఆర్ విగ్రహానికి ఎంపిపి తిప్పన్నా, జడ్‌పిటిసి రంగనాథ్‌గౌడ్, వైసిపి నాయకులు కాశిరెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి రామలింగేశ్వర్ రెడ్డి, తోటకృష్ణారెడ్డి, ప్రవీణ్‌కుమార్, కాంతయ్య తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ కార్యాలయంలో వైఎస్ఆర్ వర్ధంతి

కర్నూలు జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్. రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సోమవారం నిర్వహించారు. ఆయన చిత్రపటానికి డిసిసి అధ్యక్షుడు కె.బాబురావు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

సి బెళగల్ : వైఎస్ రాజశేఖరరెడ్డి ప్రజల గుండెల్లో చిరస్మరణీయుడుగా నిలిచారని మండలంలోని వైఎస్ఆర్ నాయకులు బొంతల మునెప్ప, గోవిందా రెడ్డి, ఎస్ఎం బాషా, గోవర్ధన్ రెడ్డి, శేఖర్ రెడ్డి, గోపాల్ ఎర్కొన్నారు. ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

కర్నూలు హాస్పిటల్: ప్రజల హృదయాల్లో సుస్థిర స్థానం పొందిన దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి చిరస్మరణీయుడని నంద్యాల డిసిసి అధ్యక్షులు ఏఐసిసి సభ్యులు జింగిటి లక్ష్మీ నరసింహ యాదవ్ అన్నారు. కల్లూరు అర్బన్ పార్థసారథి నగర్ లోని ఆయన విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.



ఓర్వకల్లులోవైఎస్ఆర్‌కునివాళిఅర్పిస్తున్నఎంపిపి తదితరులు



కర్నూలు కాంగ్రెస్ కార్యాలయంలో వైఎస్ఆర్‌కు నివాళి



కల్లూరు అర్బన్ పార్థసారథి నగర్‌లో లక్ష్మీనరసింహాయాదవ్ నివాళి



పవన్ జన్మదిన వేడుకలో ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి , సి.సురేష్, పిబివి.సుబ్బయ్య

ఘనంగా పవన్‌కల్యాణ్ జన్మదిన వేడుకలు

హాజరైన ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్ : ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ జన్మదిన కల్లూరు చెన్నమ్మసర్కిల్లో జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితరెడ్డి, కర్నూలు ఉమ్మడి జిల్లా జనసేనపార్టీ అధ్యక్షులు చింతాసురేష్‌బాబు, నాయకులు పిబివి.సుబ్బయ్య కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా పవన్ పుట్టిన రోజు సందర్భంగా రక్తదాన శిబిరాలు,తదితర కార్యక్రామలు నిర్వహించారు. సిబెళగల్‌లో రక్తదానం చేశారు.



కొట్టంబడి అక్రమ రిజిస్ట్రేషన్ రద్దు చేయాలి

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

నగరంలోని 43వ వార్డు ఇందిరాగాంధీనగర్‌లో ఉన్న కోటంబడి స్థలానికి అక్రమంగా ఇచ్చిన ఇంటి పట్టాతోపాటు రిజిస్ట్రేషన్ ను వెంటనే రద్దు చేయాలని కొట్టబడి రక్షణ కమిటీ సభ్యులు డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా కలెక్టరుకు వినతిపత్రం సమర్పించారు. కొట్టం బడి రక్షణ కమిటీ సభ్యులు టి. రాముడు, ఎస్.రోశయ్య, ఎం. భాస్కర్, వి.రాజశేఖర్ రెడ్డి, పి. నాగేశ్వరరావు. ఆర్.మద్దిలేటి. వి.శంకర్. కే.విక్రంలు వినతిపత్రం ఇచ్చిన వారిలో ఉన్నారు. వారు మాట్లాడుతూ 40 ఏళ్లుగా నడుస్తున్న ఎయిడెడ్ పాఠశాల (కొట్టం బడి) నడుస్తున్న కాలంలోనే బడి స్థలాన్ని కొట్టేయాలన్న దురుద్దేశంతో స్కూల్ టీచర్‌గా ఉన్న రోజ్‌మండ్ పూనుకున్నారన్నారు . ఇక్కడ సదరు టీచర్ కాపురం ఉన్నట్లుగా కల్లూరు ఎంఆర్ఒకు డబ్బులు ఇచ్చి 2006 సంవత్సరంలో రహస్యంగా అక్రమ పట్టాను తీసుకున్నారు. బడినడుస్తున్న కాలంలోనే తన ఇద్దరి కూతుర్ల పేరుతో రిజిస్ట్రేషన్ చేశారన్నారు. అనంతరం వారు కూడా మరొక ఇద్దరికి బడి స్థలాన్ని అమ్మి రిజిస్ట్రేషన్ చేయించారన్నారు. బడిస్థలాన్ని కొనుగోలు చేసిన వారు కూల్చేందుకు సిద్ధమవగా పూర్వ విద్యార్థులు అడ్డుకున్నారన్నారు. ఈ స్థలాన్ని ప్రభుత్వం స్వాధీనం చేసుకొని ఎలిమెంటరీ స్కూల్ లేదా కమ్యూనిటీ హాల్‌ను నిర్మించాలన్నారు.

శాస్త్రీయ విజ్ఞానం పెంపొందించాలి

- ప్రజా వైద్యుల డాక్టర్ మాలకొండయ్య

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

విద్యార్థుల్లో శాస్త్రీయ విజ్ఞానం, శాస్త్రీయ దృక్పథం పెంపొందాలని ప్రజా వైద్యులు డాక్టర్ మాలకొండయ్య కోరారు. సోమవారం పట్టణంలో జెవివి ఆధ్వర్యంలో చెకుముకి – సైన్స్ సంబరాలు గోడపత్రికను డాక్టర్ మాలకొండయ్య విడుదల చేశారు. బిజె.మాదన్న అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా జెవివి జిల్లా ఉపాధ్యక్షులు శంకరయ్య మాట్లాడుతూ... పాఠశాల స్థాయి చెకుముకి పోటీలు ఈనెల 25న నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జెవివి సీనియర్ నాయకులు నారాయణ, అంజనేయులు, చాంద్ బాషా, తాయప్ప, శ్రీనివాసులు, ప్రసాద్, శివకుమార్, తిమ్మప్ప పాల్గొన్నారు.

ముంపునకు గురైన పొలాల పరిశీలన

ప్రజాశక్తి- దేవనకొండ

మండలంలోని అలారుదిన్నె గ్రామంలో నీటి ముంపునకు గురైన పత్తి, టమోటా పంట పొలాలను ఏరువాక కేంద్రం కర్నూలు శాస్త్రవేత్త సుజాత, బనవాసి కృషి విజ్ఞాన కేంద్రం డైరెక్టర్ రాఘవేంద్ర, దేవనకొండ ఎఒ సురేష్ బాబు సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు రైతులతో మాట్లాడారు. పత్తి నీటిముంపునకు గురైనప్పుడు పిందెలు, కాయలు రాలిపోవడం, ఆకులు ఎర్రబారడం, వడలిపోతున్నాయని తెలిపారు. ముంపునకు గురైనప్పుడు ముదురు నీటిని తీసివేయడంతో పాటు ఎండ ఉన్న సమయంలో పోటాషియం నైట్రేట్ 5 గ్రాములు ఒక లీటర్ నీటిలో లేదా 10 గ్రాముల యూరియాను లీటర్ నీటిలో కలుపుకొని వారం రోజుల వ్యవధిలో మార్చి మార్చి పిచికారి చేసుకోవాలని సూచించారు. ఎకరాకు 30 కిలోల యూరియా, 20 కిలోల పొటాష్ ఎరువులను పైపాటిగా వేసుకోవాలని, తర్వాత అంతర సేద్యం చేసుకోవాలని తెలిపారు. అధిక వర్షాలకు టమోటా పంటకు కాయలపై నల్లటి మచ్చలు, బ్యాక్టీరియా స్పాట్ తెగులు కనిపించిందని చెప్పారు. వీటి నివారణకు కాపర్ ఆక్సిక్లోరైడ్, కసుగా మైసిన్ 1.5 గ్రాములు లీటర్ నీటిలో లేదా కాపర్ హైడ్రా ఆక్సైడ్ 2 గ్రాములు ఒక లీటర్ నీటిలో కలిపి పిచికారి చేసుకోవాలన్నారు. ఎఇఒ జయరాం పాల్గొన్నారు. **చిప్పగిరి** మండలంలోని నంచర్ల గ్రామంలో నీట మునిగిన పంట పొలాలను ఎఒ జయలక్ష్మి ఆధ్వర్యంలో డ్రోన్ల సహాయంతో పరిశీలించారు. ఎఇఒ ఎవివి సునీత మాట్లాడారు. గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాలతో సాగు చేసిన పంటలన్నీ కుళ్లిపోతున్నాయని, రైతులు ఆదుర్దపడవద్దని తెలిపారు. అగ్రికల్చర్ అసిస్టెంట్ బాషా పాల్గొన్నారు.

వినాయక చవితిని ప్రశాంతంగా జరుపుకుందాం

- డీఎస్పీ వెంకట్రామయ్య

ప్రజాశక్తి - ఆలూరు

వినాయక చవితి పండగను ప్రశాంతంగా జరుపుకోవాలని డీఎస్పీ వెంకట్రామయ్య తెలిపారు. సోమవారం ఆలూరు ఎస్ఐ సి.వెంకట నరసింహులు అధ్యక్షతన పోలీసు స్టేషన్ ఆవరణలో వినాయక చవితి పండగపై మండల పీస్ కమిటీ సమావేశం నిర్వహించారు. అంతకుముందు తహశీల్దార్ గోవింద సింగ్, ఎంపిడిఒ, అల్లాబకాష్, సిఐ శ్రీనివాస నాయక్, విద్యుత్ ఎఇ గుర్రప్ప మాట్లాడారు. **హోళగుంద** పోలీసు స్టేషన్‌లో మండల స్థాయి అధికారులు, గ్రామస్తులతో పీస్ కమిటీ సమావేశం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన పత్తికొండ డీఎస్పీ వెంకటరామయ్య మాట్లాడారు. ఆలూరు సిఐ శ్రీనివాస్ నాయక్, హోళగుంద ఎస్ఐ బాల నరసింహులు, డిప్యూటీ తహశీల్దార్ నిజాముద్దీన్ పాల్గొన్నారు.

ప్రభుత్వ ఉత్తర్వులు ఇక్కడ వర్తించవా..?

- యుటిఎఫ్ నాయకులు

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

ప్రభుత్వం విద్యారంగంలో ఉపాధ్యాయులు, విద్యార్థులకు కోసం ఇచ్చిన ఉత్తర్వులు ఎమ్మిగనూరు ఎంఇఒలు అమలు చేయడం లేదని, ఆ ఉత్తర్వులు ఇక్కడ వర్తించవా అని యుటిఎఫ్ నాయకులు ఎస్.నాగమణి, ఎస్.దావీదు, జె.ఎల్లప్ప, నరసింహులు, దేవపాల్ ప్రశ్నించారు. సోమవారం ఎంఇఒల వైఖరిని నిరసిస్తూ ఎంఇఒ కార్యాలయం దగ్గర ఎం.రాజు అధ్యక్షతన నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ప్రభుత్వం ఉపాధ్యాయుల పని సర్దుబాటు చేస్తూ ఇచ్చిన ఉత్తర్వుల ప్రకారం మండలంలో సర్ ప్లస్ అయిన ఉపాధ్యాయులకు ఆగస్టు 17న కౌన్సెలింగ్ నిర్వహించాలని, మండలంలో ఇద్దరు స్కూల్ అసిస్టెంట్లు, ఒక ఎస్‌జిటి సర్ ప్లస్‌గా తేలారని తెలిపారు. వీరికి ఆగస్టు 17న కౌన్సెలింగ్ ఉంటుందని సమాచారం ఇవ్వకుండా ఏకపక్షంగా వారే ప్లేసులు కేటాయించిన ఎంఇఒలు ఆంజనేయులు, మధు సూదన్‌ను సస్పెన్షన్ చేయాలని డిమాండ్ చేశారు. స్కూల్ అసిస్టెంట్‌లో సర్ ప్లస్ అయిన గణిత ఉపాధ్యాయుడు పి.ప్రకాష్‌ను ఆయన విల్లింగ్ తీసుకోకుండా ఏకపక్షంగా సంతనాగలాపురం కేటాయిస్తూ డిఇఒకు సమర్పించడం ఏమిటని ప్రశ్నించారు. కౌన్సెలింగ్ రోజు ఎంఇఒ ఆంజనేయులు సెలవులో ఉన్నారని, ఆ ఉపాధ్యాయుడు కౌన్సెలింగ్‌కు హాజరుకాలేదని డిఇఒకు ఎలా నివేదిక ఇస్తారని నిలదీశారు. అలాగే ఎంఇఒ-2 మధుసూదన్ ఆ ఉపాధ్యాయునికి సమాచారం ఇవ్వకుండా 3.30 గంటలకే సంతనాగలాపురం కేటాయిస్తూ ఆర్డర్ టైపు చేయించి డిఇఒకు నివేదిక పంపడం ఏమిటని ప్రశ్నించారు. నాయకులు డి.కొలన్న, వై.రామాంజనేయులు, మల్లారి నాగరాజు, అల్లాబకాష్, ఎం.సుధాకర్, చంద్రపాల్, ప్రసాద్, ప్రశాంత్, భూపాల్, సంపత్ కుమార్, మాదన్న, భాస్కర్, జి.బాబు, కె.నాగరాజు, చిన్న ఎల్లప్ప, సుధాకర్, పెద్దారెడ్డి, విజయ్ కుమార్, బి.నాగరాజు, అశోక్ కుమార్, బాలరాజు, లింగమూర్తి, ఖాజన్న, నాగేష్ పాల్గొన్నారు.



నిరసన చేపడుతున్న నాయకులు

దేశాభివృద్ధిలో ఎల్ఐసి పాత్ర గొప్పది

- ఆర్‌టిసి డిఎం

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

దేశాభివృద్ధిలో ఎల్ఐసి పాత్ర గొప్పదని ఆర్‌టిసి డిపో మేనేజర్ అమర్‌నాథ్, ఎల్ఐసి బ్రాంచి మేనేజర్ పులి నాయక్ తెలిపారు. సోమవారం ఎల్ఐసి బ్రాంచి కార్యాలయంలో ఎల్ఐసి వారోత్సవం సందర్భంగా ఎల్ఐసి డే నిర్వహించారు. బ్రాంచి కార్యాలయాన్ని అలంకరించి, వారోత్సవాలను జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆర్‌టిసి డిఎం అమర్‌నాథ్, ఎల్ఐసి బ్రాంచి మేనేజర్ పులి నాయక్, అసిస్టెంట్ బ్రాంచి మేనేజర్ సంతోష్ కుమార్, ఎల్ఐసి అడ్మినిస్ట్రేటివ్ అధికారులు మహేష్ కుమార్, ఇందిరా, ప్రతాప్, ఎల్ఐసి ఉద్యోగుల సంఘం నాయకులు విజయ్ కుమార్, వెంకటేశ్వర్లు, రఘునాథ్ గౌడ్, రాము, గోవర్ధన్, డెవలప్‌మెంట్ ఆఫీసర్ అసోసియేషన్ నాయకులు సుధాకర్ రావు, లియాఫీ బ్రాంచి అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి మాట్లాడారు. రూ.5 కోట్లతో ప్రారంభమైన ఎల్ఐసి 68 ఏళ్లలో రూ.లక్షల కోట్ల టర్నోవర్‌తో ప్రపంచంలోనే అగ్రగామి ఇన్సూరెన్స్ సంస్థగా నిలిచిందని తెలిపారు. అంతర్జాతీయ స్థాయిలో ఎల్ఐసికి అవార్డులు వచ్చాయని, ఇందులో భాగస్వాములైన పాలసీదారులు కూడా ఎల్ఐసి చేసే సేవా కార్యక్రమాల్లో భాగస్వాములనేనని చెప్పారు. ఎల్ఐసి అభివృద్ధిలో ఏజెంట్లు కీలక పాత్రధారులని, నిత్యం కొత్త దాన్ని తెలుసుకుని ముందుకు పోవాలని కోరారు. ఎల్ఐసి ఉద్యోగులు హంపయ్య, బ్రహ్మానంద రెడ్డి, పరమేశ్వర్ రెడ్డి, మురళీకృష్ణ, శ్రీవాణి, వీరారెడ్డి, వెంకటేష్, వినయ్, రమేష్, రంగస్వామి, అనంత, భూరలి, వేణుగోపాల్, మధు, షబ్బీర్, ప్రసాద్, సూర్యకాంత్ రెడ్డి, దేవేంద్ర మూర్తి, హనుమంతరావు, నరసింహులు, రత్నయ్య, హరి, వీరేష్, ప్రభాకర్, వీరేష్ పాల్గొన్నారు. **ఆదోని** బ్రాంచి కార్యాలయంలో ఎల్ఐసి వార్షికోత్సవ ఉత్సవాలు నిర్వహించారు. ఆదోని డీఎస్పీ సోమన్న హాజరయ్యారు. అంతకుముందు భారీ కేక్ కట్ చేసి ఒకరికొకరు తినిపించుకుంటూ సంబరాలు చేసుకున్నారు. సీనియర్ ఉద్యోగి ఐసిఈయు అధ్యక్షులు ప్రకాష్‌ను శాలువాతో సన్మానించారు. బ్రాంచి సీనియర్ మేనేజర్ మణెప్ప, బ్రాంచ్ అసిస్టెంట్ మేనేజర్ ఖాజా, మొయిద్దీన్ ఉన్నారు.



ఎమ్మిగనూరులో జ్యోతి ప్రజ్వలన చేస్తున్న దృశ్యం



ఆదోనిలో సీనియర్ ఉద్యోగి ప్రకాష్‌ను సన్మానిస్తున్న ఎస్‌బిఎం

కోటకొండలో రైతు ఆత్మహత్య


ప్రజాశక్తి - దేవనకొండ

మండలంలోని పి.కోటకొండ గ్రామంలో అప్పులబాధ తాళలేక రైతు ఆత్మహత్య చేసుకున్న సంఘటన సోమవారం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన మునగాల చిన్న గిడ్డయ్య (38) తనకున్న 2 ఎకరాల సొంత పొలంతో పాటు మరో 4 ఎకరాలను కౌలుకు తీసుకొని వ్యవసాయం చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నారు. రెండేళ్లుగా ప్రకృతి వైపరీత్యాలతో పంటలు పండకపోవడంతో పంటల పెట్టుబడుల కోసం చేసిన అప్పులు పెరిగిపోయాయి. అప్పులు ఎలా తీర్చాలో తెలియక పురుగుమందు తాగి ఆత్మహత్యకు తాగారు. కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం గ్రామంలోని ప్రయివేట్ వైద్యుని వద్దకు తీసుకొచ్చేలోపు మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు. మృతునికి భార్య, ఒక కుమారుడు, ఒక కుమార్తె ఉన్నారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

వైభవంగా ఈరన్న పల్లకి మహోత్సవం

ప్రజాశక్తి - కౌతాళం

శ్రీనరసింహ ఉరుకుంద ఈరన్న స్వామి పల్లకి మహోత్సవం లక్షలాది మంది భక్తుల మధ్య వైభవంగా సాగింది. శ్రావణమాసపు చివరి సోమవారం ఉరుకుంద దేవాలయం నుంచి స్వామి వారిని కోసిగి మండలం కందుకూరు వద్ద ఉన్న తుంగభద్ర నదికి తీసుకెళ్లి వేద పండితుల ఆధ్వర్యంలో చక్రస్నానం, జలాభిషేకం నిర్వహించారు. శ్రావణమాసంలో నెల రోజులు విశేష పూజలు అందుకున్న స్వామి పల్లకి రావడంతో గ్రామాల్లో పండగ వాతావరణం నెలకొంది. కందుకూరు నదీతీరంలో వేలాది మంది భక్తులు స్వామివారిని దర్శించుకుని పూజలు చేసి అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. అక్కడి నుంచి కౌతాళం మండలంలోని తిప్పలదొడ్డి, కరణి, మల్లనహట్టి, చిరుతపల్లి గ్రామాల మీదుగా ఉరుకుంద గ్రామానికి పల్లకి చేరుకుంది. ఉత్సవాల ప్రత్యేక అధికారి పాండురంగారెడ్డి, పర్యవేక్షకులు మల్లికార్జున, వెంకటేష్, ప్రధాన అర్చకులు వీరప్ప స్వామి, ఉప ప్రధాన అర్చకులు మహాదేవ స్వామి, అర్చకులు నాగరాజు స్వామి, శివన్న స్వామి, ఈరన్న స్వామి పాల్గొన్నారు. కౌతాళం సిఐ అశోక్ కుమార్, కోసిగి సిఐ మంజునాథ్ బందోబస్తు నిర్వహించారు.



జన హృదయ నేత వైఎస్ఆర్

- ఘనంగా వైఎస్ఆర్ వర్ధంతి

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

ప్రజల బాగోగులు తెలుసుకుని, పేదరిక నిర్మూలనకు సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన జన హృదయ నేతగా వైఎస్.రాజశేఖర రెడ్డి అని వైసిపి నాయకులు వై.రుద్ర గౌడ్, మున్సిపల్ ఛైర్మన్ కెఎస్.రఘు, వైసిపి నాయకులు కె.సునీల్ కుమార్ తెలిపారు. సోమవారం వైఎస్ఆర్ సర్కిల్ వద్ద వైసిపి ఇన్‌ఛార్జీ బుట్టా రేణుక, మాజీ ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డి ఆదేశాల మేరకు మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్.రాజశేఖర్ రెడ్డి వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ప్రభుత్వాస్పత్రిలో పండ్లు, పాలు, బ్రెడ్లు పంపిణీ చేశారు. వారు మాట్లాడుతూ... వైఎస్ఆర్ ప్రగతి సాధకుడని, సంక్షేమ సారథిగా పాలనలో అభివృద్ధిని పరుగులు పెట్టించారని కొనియాడారు. మున్సిపల్ వైస్ ఛైర్మన్ నజీర్ అహ్మద్, టౌన్ బ్యాంకు మాజీ ఛైర్మన్ కొమ్ము రాజశేఖర్, కౌన్సిలర్లు కాశీం బేగ్, కామర్తి నాగేశప్ప, డిస్ కేశవరెడ్డి, నీలకంఠ, బజారి, వాహిద్, రాజారత్నం, సుధాకర్, కో ఆప్షన్ సభ్యులు అబ్రార్, గట్టు ఖాజా, వార్డు ఇన్‌ఛార్జీలు రుద్రాక్షల బజారి, చంద్రశేఖర్, సోమేష్, విశ్వనాథ్, శ్రీరాములు, నాగేంద్ర, తార రాజశేఖర్, వడ్డే వీరేష్, నాయకులు గడ్డం నారాయణ రెడ్డి, పోలయ్య, భాస్కర్, శ్రీనివాస్ రెడ్డి, కాశీం బేగ్, బాషా, శ్రీధర్ రెడ్డి, పామన్న, నరసింహులు, జిఎం.బాషా, రఘునాథ్ రెడ్డి, బజారి, అల్తాఫ్, గోకారి, మంజునాథ్ పాల్గొన్నారు. **చిప్పగిరి** అంబేద్కర్ సర్కిల్‌లో ఎమ్మెల్యే విరుపాక్షి ఆదేశాల మేరకు వైఎస్ఆర్ చిత్రపటానికి వైసిపి మండల కన్వీనర్ జూటూరు మారయ్య పూలమాల వేసి నివాళులర్పించారు. ఎంపిటిసి సుంకన్న, మాజీ సర్పంచి సురేష్ రెడ్డి, మాజీ కన్వీనర్ ఓబులేసు, వైసిపి నాయకులు శ్రీరాములు, ధర్మేంద్ర, సేనాపతి, నాగప్ప మాజీ కో కన్వీనర్ లోకనాథ్, కొండ శేఖర్, వెంకటేష్, నాగరాజు, రాజు, గురుదాసు పాల్గొన్నారు. **ఆస్పరి**లోని జగనన్న కాలనీలో వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వైసిపి మండల కన్వీనర్ పెద్దయ్య, జడ్‌పిటిసి దొరబాబు, సొసైటీ మాజీ ఛైర్మన్ గోవర్ధన్, కెడిసిసి బ్యాంకు మాజీ డైరెక్టర్ రాఘవేంద్ర, మండల మాజీ కన్వీనర్ రామాంజనేయులు, జెసిఎస్ మండల కన్వీనర్ బసవరాజు, కోకన్వీనర్ పురుషోత్తం రెడ్డి, నాయకులు అశోక్, రాజన్న గౌడ్, కౌలుట్ల, ప్రకాష్, తిమ్మప్ప, ప్రకాష్, ప్రభాకర్ పాల్గొన్నారు. **నందవరం**లో వైసిపి మండల కన్వీనర్ శివారెడ్డి గౌడ్ ఆధ్వర్యంలో వైఎస్ఆర్ వర్ధంతి నిర్వహించారు. శివారెడ్డి గౌడ్, సర్పంచి తోట సావిత్రమ్మలు వైఎస్ఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జడ్‌పిటిసి నిఖిల్ చక్రవర్తి, మీసాల సంపత్ కుమార్ గౌడ్, ఎల్లాగౌడ్, రమేశప్ప గౌడ్, నాగన్న, ఆదాం, బుజ్జిబాబు పాల్గొన్నారు. **దేవనకొండ**లోని బస్టాండ్ సమీపంలో ఉన్న వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షి సోదరుడు వెంకటేష్, ఎంపిపి లక్ష్మీదేవి భర్త లుముంబా, జడ్‌పిటిసి కిట్టు, వైసిపి మండల నాయకులు ప్రభాకర్ రెడ్డి, దివాకర్ నాయుడు, నిజాలు రెడ్డి, తెర్నేకల్లు సర్పంచి అరుణ్ కుమార్, వైసిపి నాయకులు ప్రేమ్‌నాథ్ రెడ్డి, నారాయణరెడ్డి, ఎల్‌కె.శ్రీనివాసులు, టోపీ యూసుఫ్ బాష, పల్లె దొడ్డి చంద్రన్న పాల్గొన్నారు. **ఆదోని (రూరల్)** మండలంలోని పెద్దహరివాణం, పెద్దతుంబలం, మండిగిరి, నారాయణపురం, విరుపాపురం గ్రామాల్లో వైఎస్ఆర్ వర్ధంతి నిర్వహించారు. సర్పంచి హెచ్.రాము, మెడికల్ నాగరాజ్, హెబ్బటం హనుమంతప్ప, కుప్పలదొడ్డి గర్జప్ప, కర్రెప్ప, ఉప సర్పంచి మల్లికార్జున్ రెడ్డి, నాగరాజ్, దేవప్ప, గాదిలింగప్ప, చంద్ర, బాలప్ప, మల్లప్ప, సునుసాబ్, బజారప్ప, లింగన్న, మరిలింగప్ప, బిపి.బలరాం, మారెప్ప, సిద్ధప్ప, ఈరప్ప, బండి తిమ్మప్ప, పరమేష్, ఉల్లప్ప, హుస్సేని, లింగన్న, శేషు, ఏసప్ప, హుస్సేనప్ప, రవి, గర్జప్ప, కారుమంచప్ప, భాస్కర్, కుప్పలదొడ్డి రాజా, మాలింగ, విరుపాపురం సర్పంచి ప్రహ్లాద్ యాదవ్, నారాయణపురం సర్పంచి ఆల్లమ్మ, వైసిపి నాయకులు పురుషోత్తం రెడ్డి పాల్గొన్నారు. **హోళగుంద**లో ఎమ్మెల్యే విరుపాక్షి ఆదేశాల మేరకు వైఎస్ఆర్ వర్ధంతి నిర్వహించారు. వైసిపి మండల కన్వీనర్ షఫీవుల్లా, ఎంపిపి తనయుడు ఈషా, జిల్లా వైస్ ఛైర్మన్ బావ శేషప్ప, వైస్ ఎంపిపి హనుమప్ప, ఎంపిటిసిలు కెంచప్ప, మల్లికార్జున, మల్లయ్య, షేక్షవలీ, రమేష్, శివన్న, సర్పంచి తనయుడు పంపాపతి, మండల కో కన్వీనర్ రవి, యువనేత ఎస్‌కె.గిరి, కృష్ణ, మఠం మహేష్, రహమతుల్లా, సోమిరెడ్డి, సిద్ధప్ప, శేఖర్, ఈరన్న, బాష, దేవన్న, సవారప్ప, రంగస్వామి పాల్గొన్నారు. **కౌతాళం**లో వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వైసిపి మండల కన్వీనర్ దేశాయి ప్రహ్లాద చారి, సర్పంచి పాల్ దినకర్, వైస్ ఎంపిపి బుజ్జి స్వామి, ఉప సర్పంచి సక్కరి తిక్కయ్య, మాజీ సర్పంచి అవతారం, రామన్న, అబ్దుల్ సమ్మద్, బాష, భీమేష్, తాయన్న, సీనియర్ నాయకులు సత్యప్ప స్వామి, వార్డ్ మెంబర్ రామకృష్ణ, సుమన్, ఖాసీం, స్కూల్ ఛైర్మన్ ఈరన్న, పీర్ మహ్మద్, పి.రాజన్న, షేక్షావలీ, వడ్డే హుస్సేని, అంజి, ఎన్‌టిఆర్ నగర్ బాష, పూజారి లింగన్న, సుగురప్ప, బారికి నాగరాజు, బారికి లక్ష్మన్న, బారికి రంగప్ప, ఈరన్న పాల్గొన్నారు. **ఆలూరు** ఎంపిడిఒ కార్యాలయం ఎదురుగా ఉన్న వైఎస్ఆర్ విగ్రహానికి వైసిపి మండల కన్వీనర్ ఈరన్న ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు. మాజీ ఎంపిటిసి రాంగోపాల్, విశ్రాంత తహశీల్దార్ మాదన్న, మాజీ సర్పంచులు ఎల్లప్ప, సోమశేఖర్, నాయకులు మల్లికార్జున, వెంకటేష్, పత్తికొండ రాజు పాల్గొన్నారు. **మంత్రాలయం**లోని రాఘవేంద్ర సర్కిల్‌లో ఉన్న వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వైసిపి మండల అధ్యక్షులు జి.భీమిరెడ్డి, ఇన్‌ఛార్జీ విశ్వనాథ్ రెడ్డి, సర్పంచి తెల్లబండ్ల భీమయ్య పాల్గొన్నారు. మాలపల్లి గ్రామంలో వైసిపి నాయకులు గురురాజరావు నేతృత్వంలో వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రచ్చుమర్రి, కల్లుదేవకుంట, చిలకలడోణ, సుంకేశ్వరి గ్రామాల్లో వైఎస్ఆర్ వర్ధంతి నిర్వహించారు. వైస్ ఎంపిపి పులికుక్క రాఘవేంద్ర, వ్యవసాయ సలహా మండలి సభ్యులు మల్లికార్జున, సచివాలయ కో కన్వీనర్ రాఘవేంద్ర ఆచారి, ఉప సర్పంచి హోటల్ పరమేష్, బొంబాయి శివ, ఎంపిటిసి వెంకటేష్ శెట్టి, బంగారు బాబు, వీరారెడ్డి, వడ్డే నారాయణ పాల్గొన్నారు. **పెద్దకడబూరు**లో వైసిపి మండల కన్వీనర్ రామ్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో బస్టాండ్ ఆవరణలోని వైఎస్ఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు మండలంలోని బసలదొడ్డి, గవిగట్టు, కమ్మలదిన్నె గ్రామాల్లో వైసిపి నాయకులు నివాళులర్పించారు. వైసిపి నాయకులు చంద్రశేఖర్ రెడ్డి, రవి చంద్రారెడ్డి, ముక్కరన్న, అర్లప్ప, పూజారి ఈరన్న, సర్పంచి రామాంజనేయులు, దొడ్డిమేకల సర్పంచి చంద్రశేఖర్, కమ్మలదిన్నె నాయకులు అళ్లయ్య, నరసప్ప, ఈరన్న, భీమన్న పాల్గొన్నారు.



ఎమ్మిగనూరులో నివాళులర్పిస్తున్న వైసిపి నాయకులు



చిప్పగిరిలో...



మంత్రాలయంలో



ఆస్పరిలో...



దేవనకొండలో



ఆదోనిలో



కౌతాళంలో



ఆలూరులో మాట్లాడుతున్న మాజీ ఎంపిటిసి రాంగోపాల్



పెద్దకడబూరులో



హోళగుందలో



నందవరంలో నివాళులర్పిస్తున్న నాయకులు

ఘనంగా పవన్ పుట్టినరోజు వేడుకలు

ప్రజాశక్తి - ఆదోని

ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పుట్టినరోజు వేడుకలు జనసేన ఇన్‌ఛార్జీ మల్లప్ప ఆధ్వర్యంలో జరిగాయి. ఎమ్మెల్యే పార్థసారథి, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే మీనాక్షి నాయుడు, గుడిసె ఆది కృష్ణమ్మ, శ్రీకాంత్ రెడ్డి, ఉమ్మి సలీం, రామస్వామి, విట్టా రమేష్ హాజరయ్యారు. పట్టణంలోని ప్రభుత్వ బాలికల హైస్కూల్ ఆవరణలో మొక్కలు నాటారు. అనంతరం ఇంటర్నేషనల్ ఫంక్షన్ హాలులో బిపి, గుండె వ్యాధి ఉచిత మెడికల్ క్యాంపును కిమ్స్ ఆస్పత్రి సౌజన్యంతో నిర్వహించారు. **గోనెగండ్ల** మెయిన్ స్కూల్, ప్రాథమిక పాఠశాల ఆవరణలో జనసేన ఇన్‌ఛార్జీ రేఖా గౌడ్, సర్పంచి హైమావతి, ఎస్.షేక్షావలి ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. అనంతరం మేజర్ పంచాయతీ సమీపంలో కేక్ కట్ చేసి, బాణసంచా పేలుస్తూ స్వీట్లు పంచిపెట్టారు. కూటమి నాయకులు, అభిమానుల సమక్షంలో పంచాయతీ కార్యాలయం ముందు అక్షయ బ్లడ్ బ్యాంకు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరంలో యువకులు, పవన్ కల్యాణ్ అభిమానులు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. జనసేన, టిడిపి, బిజెపి నాయకులు గానిగ బాషా, అక్బర్ వలీ, మునిస్వామి గౌడ్, ఖాసీం సాహెబ్, మాలిక్, సుభాన్, రామాంజినేయులు, స్కూల్ కమిటీ ఛైర్మన్లు షేక్ గౌస్, ఖాజా పాల్గొన్నారు. **నందవరం**లో పవన్ కల్యాణ్ పుట్టినరోజు వేడుకలను జనసేన నాయకులు ఎల్లప్ప నిర్వహించారు. ముఖ్య అతిథులుగా జనసేన పార్టీ ఇన్‌ఛార్జీ రేఖాగౌడ్ పాల్గొన్నారు. పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాలు, రోడ్ల వెంట మొక్కలు నాటారు. బస్టాండ్‌లో కేక్ కట్ చేసి పవన్ కల్యాణ్‌కు శుభాకాంక్షలు తెలిపారు. అంజి, చంద్ర, అంజి, ఇర్ఫాన్, బంగారి, నరసింహులు, విజయ్, బాష, రామలింగడు, ఇసాక్, వీరేష్ పాల్గొన్నారు. **ఆస్పరి**లోని గాంధీ పార్కులో క్లీన్ ఆంధ్ర, గ్రీన్ ఆంధ్ర కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జనసేన ఆలూరు ఇన్‌ఛార్జీ తెర్నేకల్ వెంకప్ప పాల్గొని మొక్కలు నాటారు. ముందుగా గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి అందరికీ పంచి పెట్టారు. జన సైనికులు 20 మంది రక్తదానం చేశారు. జనసేన మండల కన్వీనర్ అరవింద్ అధ్యక్షత వహించారు. నాయకులు శ్రీను, సోమశేఖర్, సతీష్, రఘు, శివ, ప్రసాద్, కార్తీక్, విశ్వనాథ్, మనోజ్, వీరేష్, హనుమేష్, మాధవ్, విష్ణు, మోహన్, ప్రకాష్ పాల్గొన్నారు. **ఆదోని (రూరల్)** మండలంలోని పెద్దహరివాణం గ్రామంలో పారిశుధ్య కార్మికులకు షూస్, గ్లౌజులు అందజేశారు. అనంతరం వారిని శాలువాతో సన్మానించారు. జనసేన నాయకులు బసవరాజ్ యాదవ్, వీరేష్ యాదవ్, బంగారప్ప, సిద్ధు, రమేష్, శ్యామ్, రాజు, వీరేష్ పాల్గొన్నారు. **కౌతాళం** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మొక్కలు నాటారు. అనంతరం పాఠశాల నుంచి ఎంపిడిఒ కార్యాలయం వరకు జనసేన నాయకుల ఆధ్వర్యంలో ర్యాలీగా వెళ్లి ఎంపిడిఒ కార్యాలయం కేక్ కట్ చేశారు. రక్తదాన శిబిరం ఏర్పాటు చేసి సామాజిక సేవలు ముందు ఉంటామని చాటి చెప్పారు. ముఖ్య అతిథిగా టిడిపి సీనియర్ నాయకులు రమాకాంత్ రెడ్డి, ఇన్‌ఛార్జీ రాఘవేంద్ర రెడ్డి తనయులు రాకేష్ రెడ్డి, యువ నాయకులు వెంకటపతి రాజు, టిప్పు సుల్తాన్, సతీష్ నాయుడు, టిడిపి సీనియర్ నాయకులు సౌద్రీ బసవరాజు, నీలకంఠ రెడ్డి, డాక్టర్ రాజానందు, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు రామకృష్ణ, వీరేష్, గిరి, ముకన్న, బసవరాజు, జనసేన మండల అధ్యక్షులు రామాంజినేయులు మాట్లాడారు. అనుమేష్, లక్ష్మణ్, రమేష్, వలీ బాష, రామాంజినేయులు పాల్గొన్నారు. **ఎమ్మిగనూరు (రూరల్)** మండలంలోని కె.తిమ్మాపురం గ్రామంలో జనసేన తాలూకా సీనియర్ నాయకులు, జిల్లా వికలాంగుల సంక్షేమ సంఘం అధ్యక్షులు బీసీ.నాగరాజు అధ్యక్షతన జెండా ఆవిష్కరణ చేపట్టారు. ముఖ్య అతిథులుగా సామాజిక సేవా వైద్యులు జలవాడి శ్రీనివాసులు, కె.పవన్ కుమార్ హాజరయ్యారు. అనంతరం పట్టణంలోని దత్తాత్రేయ సాయి బాబా స్వామి గుడిలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో రక్తదానం చేశారు. ప్రభుత్వ వైద్యశాలలో పాలు, బ్రెడ్లు, పండ్లు పంపిణీ చేసి, వైద్యశాల ఆవరణలో మొక్కలు నాటారు. జనసేన నాయకులు బిటి.బజారి పాల్గొన్నారు. **దేవనకొండ** కస్తూరిబా పాఠశాల ఆవరణలో జనసేన ఆలూరు ఇన్‌ఛార్జీ తెర్నేకల్లు వెంకప్ప కేక్ కట్ చేసి బాలికలకు స్వీట్లు పంపిణీ చేశారు. పంచాయతీ కార్యాలయ ఆవరణలో జనసేన వీర మహిళ సరోజమ్మ తన సొంత ఖర్చులతో 100 మందికి మహిళలకు చీరలు పంపిణీ చేశారు. జనసేన నాయకులు వీరేష్, జగదీష్, చంటిబాబు, నందు, మక్బుల్, వడ్డే గోవిందు, ఉచ్చిరప్ప, రామాంజనేయులు పాల్గొన్నారు. **ఆలూరు**లోని జూనియర్ కళాశాల ఆవరణలో జనసేన ఐటి కో ఆర్డినేటర్ రంజిత్ అధ్యక్షతన జనసేన ఇన్‌ఛార్జీ తెర్నేకల్లు వెంకప్ప కేక్ కట్ చేశారు. అనంతరం పిఎస్‌పికె ఆకారంలో బైక్‌లను ఏర్పాటు చేయడం ఆకట్టుకుంది.



ఆదోనిలో పాల్గొన్న నాయకులు



గోనెగండ్లలో కేక్ కట్ చేస్తున్న నాయకులు



కౌతాళంలో...



దేవనకొండలో...